అధ్వాన భారతి మైదానం

- వాకర్లు, సందర్శకులు భీతిల్లేలా పరిసరాలు
- చెత్తా చెదారంతో క్షీణించిన పారిశుధ్యం
- మంచినీటి సదుపాయానికీ దిక్కు లేదు
- చీకటి పడితే మందుబాబులకు అడ్డా
- పట్టించుకోని కార్పొరేషన్ సిబ్బంది


మైదానంలో పేరుకుపోయిన చెత్త

బోట్‌క్లబ్: కాకినాడ కార్పొరేషన్ కార్యాలయానికి సమీపంలోని ఆనంద భారతి మైదానం ప్రస్తుతం అధ్వానానికి చిరునామాగా తయారైంది. మైదానంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయింది. పిచ్చి మొక్కలు పెరిగిపోయి అడవిని తలపిస్తోంది. చీకటి పడితే మైదానంలో అడుగు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ తుప్పల్లోంచి ఏ విష జంతువులు వస్తాయోనని సందర్శకులు భయపడుతున్నారు. ఒకప్పుడు పెద్దలు, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆహ్లాదంగా ఉండే మైదానం నేడు భీతిల్లేలా ఉంది. నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగం ఈ మైదానాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ప్రజలు అంటున్నారు. ప్రధాన గేటు తుప్పుపట్టి పోతున్నా పట్టించుకోవడం లేదు. పశువులు, కుక్కలు వచ్చేందుకు వీలుగా తయారైంది.

చీకటి పడితే మందుబాబుల అడ్డా

రాత్రివేళల్లో మైదానంలో లైట్లు వెలగకపోవడంతో మందుబాబులు ఇక్కడ నిత్యం మద్యం తాగి గలాటా సృష్టిస్తున్నారు. తాగి, తిని పడేసిన వ్యర్థాలు అక్కడే వదిలేయడంతో మార్నింగ్ వాక్‌కు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మందుబాబులు వదిలేసిన మాంసం వ్యర్థాల కోసం కుక్కలు అక్కడ మకాం వేస్తూ అక్కడ తిరిగే ప్రజలపై అప్పుడప్పుడు దాడులకు పాల్పడుతున్నాయి. ఈ మైదానానికి ఎటువంటి సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో రక్షణ కరువైంది. గతంలో ఈ మైదానాన్ని కోటి రూపాయలతో అభివృద్ధి చేసి వదిలేయడంతో ప్రస్తుతం ఇది నిరుపయోగంగా మారింది. ఇటీవల ఇక్కడ ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతి ఇవ్వడంతో మైదానం అధ్వానంగా తయారైందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గతంలో వాకింగ్ ట్రాక్ ఎంతో బాగుండేదని వారు అంటున్నారు.

కనీస సదుపాయాలు లేవు

మైదానంలో కనీస సదుపాయాలు లేక సందర్శకులు ఇక్కడికి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు లేక వారు రావడం మానేశారు. కూర్చునేందుకు కనీసం బెంచీలు కూడా ఏర్పాటు చేయలేదు.

జిమ్ పరికరాలు పాడవుతున్నా..

గతంలో మైదానంలో మహిళలు, పురుషులు వ్యాయామం చేసేందుకు ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు ప్రస్తుతం చిన్న చిన్న మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్నాయి. కార్పొరేషన్ అధికారులు స్పందించిన వీటిని మరమత్తులు చేయిస్తే ఈ ప్రాంత ప్రజలు ఉదయం, సాయంత్రం వ్యాయామాలు చేసే వీలుంటుందని వారు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, జిమ్ చేసేందుకు వస్తుంటాను. ప్రస్తుతం మైదానంలో చెత్తచెదారం పేరుకొనిపోయింది. దుర్వాసన వస్తోంది. ఇటీవల కురిసిన వర్షానికి మైదానంలో నీరు చేరడంతో చాలా అధ్వానంగా తయారైంది. జిమ్ పరికరాలు చిన్న చిన్న మరమత్తులు చేస్తే అందరికీ ఉపయోగపడుతుంది.

ఎం.కార్తిక్


మైదానంలో పవర్ జనరేటర్ పరిసరాల్లో ఇలా..


మరమ్మతులకు గురైన గేటు


మందుబాబులు తాగి పడేసిన సీసాలు

క్లుప్తంగా

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు 98.42 శాతం హాజరు


పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డీఈఓ రమేష్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జాతీయ ఉపకార పరీక్షకు కాకినాడ, పెద్దాపురం డివిజన్లలో ఆదివారం నిర్వహించిన పరీక్షకు 98.42 శాతం హాజరయ్యారు. పరీక్షకు 3,789మంది దరఖాస్తు చేసుకోగా 196 మంది గైర్హాజరయ్యారు. కాకినాడ పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లిరమేష్ సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్ష ప్రాథమిక కీ మంగళవారం విడుదల చేస్తారని ఆయన తెలిపారు.

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

బాలాజీచెరువు: స్థానిక చీడిగ బైబిల్ మిషన్ శిబిరం వద్ద ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ జిల్లా ప్రెసిడెంట్ రిక్కీ గూటమ్ ఆదివారం తెలిపారు. శిబిరంలో రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి లక్షణాలు ఉన్నవాటికి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గాంధీనగర్ పార్కు వాకర్ల కార్యవర్గం ఏర్పాటు


నూతన కార్యవర్గ సభ్యులు

బోట్‌క్లబ్: గాంధీనగర్ పార్కు వాకర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పరస నాగ వెంకట సురేష్ కుమార్, జనరల్ సెక్రటరీగా బట్లంకి ఆంజనేయులు, సెక్రటరీగా అయినపర్తి నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా కేఎంఎంఎంఆర్ ప్రసాద్, కోశాధికారి వైవీ సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు సురేష్ సభ్యులకు కృతజ్ఞతలు తెలి పార్కును ఆదర్శ పార్కుగా తీర్చిదిద్దుతానన్నారు.

ప్రపంచ ధ్యాన దినోత్సవం తీర్మానంపై హర్షం

బాలాజీచెరువు: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని డిసెంబర్ 21వ తేదిన నిర్వహించాలని భారత్, చైనా, రష్యా, జపాన్ దేశాల తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ఆమోదించడంపై ఏపీ యోగా విద్యాపీఠం ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. సమగ్ర శ్రేయస్సు, అంతర్గత పరివర్తన కోసం ఏటా ఒకరోజు ప్రపంచ ధ్యాన దినోత్సవం కోసం 193 దేశాలు అంగీకరించడం మహోన్నతమైన ఆలోచన అని, మానవ పరివర్తనతో పాటు శాంతి స్థాపనకు ఆధారం అవుతుందని యోగా విద్యాపీఠం అధ్యక్షులు చిట్టూరి చిట్టిబాబు తెలిపారు. సోమవారం నుంచి ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో ఉచితంగా ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలియజేశారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు


వృద్ధురాలిని పరీక్షిస్తున్న వైద్యుడు సత్యనారాయణ

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ద్వారా వృద్ధులకు వైద్య సేవలందించారు. డాక్టర్ అడ్డాల సత్యనారాయణ వృద్ధులకు బీపీ పరీక్షలు చేసి ఆరోగ్య సూత్రాలను వివరించారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, ప్రసాద్ నాయుడు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక సందడి



శిల్పారామం వేదికపై నృత్యం చేస్తున్న చిన్నారి. నృత్యాలు ఆసక్తిగా చూస్తున్న విద్యార్థులు

కాకినాడ రూరల్: కాకినాడ బీచ్‌లో సూర్యారావుపేట వద్ద శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక సందడి నెలకొంది. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు శిల్పారామాన్ని సందర్శిస్తున్నారు. వీరిలో కొందరు విద్యార్థులు కళావేదికపై ఆట పాటలతో అలరిస్తూ సందడి చేస్తున్నారు. ఆదివారం అబాస్కస్ స్కూల్ విద్యార్థులు పలు నృత్యాలు చేసి అలరించారు. సండే సరదాగా గడిపేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు శిల్పారామానికి ఎక్కువగా వస్తున్నారని ఏఓ ప్రకాష్ తెలిపారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో నాగబాబు ప్రతిభ


పతకం అందుకుంటున్న నాగబాబు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియంలో ఈ నెల 8న జరిగిన 6వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లాకు చెందిన యాతం నాగబాబు ప్రతిభ కనపరచి పలు విభాగాల్లో పతకాలు సాధించాడు. 1500 మీటర్ల పరుగులో రజత, 800, 400 మీటర్ల పరుగులో బంగారు పతకాలు సాధించాడు. నాగబాబు వైద్య ఆరోగ్యశాఖలో మలేరియా విభాగంలో యూనిట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ధాన్యాన్ని సత్వరం మిల్లులకు పంపండి

- అధికారులకు జేసీ రాహుల్ మీనా ఆదేశం


అరట్లకట్ట రైస్ మిల్లు వద్ద రికార్డులు పరిశీలిస్తున్న జేసీ రాహుల్ మీనా తదితరులు

కరప: రైతులకు ఇబ్బంది లేకుండా రైతుసేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, జాప్యం లేకుండా రైసు మిల్లులకు సకాలంలో చేరవేయాలని జేసీ రాహుల్‌మీనా అధికారులను ఆదేశించారు. మండలం అరట్లకట్టలోని రైసుమిల్లును ఆదివారం ఆయన సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎం.దేవ్లానాయక్, ఆర్డీఓ ఎస్.మల్లిబాబులతో కలసి తనిఖీచేశారు. ఆర్ఎస్‌కేలో ట్రక్‌సీట్ జనరేట్ చేసిన తర్వాత ధాన్యం బస్తాలు రైసుమిల్లుకు ఎంత సమయంలో చేరుతున్నాయి, అక్కడ జాప్యం లేకుండా దిగుమతి చేస్తున్నారా లేదా అని ఆయన ఆరా తీశారు. రైస్‌మిల్లు వద్ద ధాన్యం బస్తాలు దిగుమతికి హమాలీల కొరతపై అడిగి తెలుసుకున్నారు. రైసు మిల్లుల రికార్డులు, ట్రాక్టర్‌లో వచ్చిన ధాన్యాన్ని, ట్రక్‌సీట్లను ఆయన తనిఖీ చేసి, పలు సూచనలు ఇచ్చారు. సాంకేతిక సమస్యలు ఉంటే హెడ్ ఆఫీసుకు కానీ, కంట్రోల్ రూమ్‌కు కానీ ఫోన్ చేయాలన్నారు. అల్పపీడన ప్రభావంతో ఆకాశం మబ్బులతో ఉందని, తుపాన్ వర్షాలు వస్తే, ధాన్యం తడిసిపోకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా అప్రమత్తం చేయాలన్నారు. కళ్లాల్లోని ధాన్యాన్ని రైసుమిల్లులకు చేరేలా సత్వర చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కాకినాడ ఆర్డీఓ ఎస్.మల్లిబాబు నడకుదురు, పెనుగుదురు రైసుమిల్లులను తనిఖీచేసి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, ఎంపీఓ ఏవీ రాజేష్, వీఆర్వోలు కె.గణపతిరావు, చాగంటి వరుణ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మించాలి

ప్రత్తిపాడు: మెట్టప్రాంతలో ప్రత్తిపాడు కేంద్రంగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మించాలని రైతులు కోరారు. ఈ మేరకు ఆదివారం ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటు విషయం సీఎం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరగడం వల్ల రైతులకు అందుబాటులో ఫ్యాక్టరీ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా, ఇందన ఏసుబాబు పాల్గొన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్నెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

కాకినాడ రూరల్ మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎంపీడీఓ పసుపులేటి సతీష్ 98481 83847
ఎంపీపీ బందిలి వీరీష 88977 14834

గ్రామం	ప్రత్యేక అధికారి/సర్పంచ్		కార్యదర్శి	
రమణయ్యపేట	కేఎస్ వరప్రసాద్	91544 09525	జె.నరసింహరావు	98483 33678
వాకలపూడి	కేఎస్ వరప్రసాద్	91544 09525	పి.పాండురంగారావు	98857 63592
వలసపాకల	జి.శ్రీనివాసరావు		ఆర్ఎస్ఎస్ మూర్తి	94404 11936
ఇంద్రపాలెం	ఎంఎస్ఆర్ ఆంజనేయులు	94921 60499	ఎం.శివప్రసాద్	98497 48720
చీడిగ	పసుపులేటి సతీష్	98481 83847	బి.గోవిందరాజులు	99599 94646
తూరంగి	జి.శ్రీనివాసరావు	77022 99660	జేవీ రమణమ్మ	99516 72981
గంగనాపల్లి	గీసాల మహాలక్ష్మి	91606 99909	కత్రి శ్రీనివాసరావు	99495 63418
కొవ్వాడ	కోటిపల్లి ఉమ	99660 97456	జి.చిరంజీవి	99127 77608
కొవ్వూరు	పిల్లి చక్రరావు	98483 98161	ముత్యాల వరలక్ష్మి	98496 52455
నేమాం	రామదేవు సూర్యప్రకాశరావు	97053 89099	ఎల్‌వీఎల్ దేవి	99086 74433
పండూరు	వలవల అమ్మాజీ	98487 54599	ఎం.రామమోహన్‌చౌదరి	93918 30892
పి.వెంకటాపురం	పెంకే లక్ష్మి	99089 09820	ఎండీ స్వస్థల షరీఫ్	89770 61120
పెనుమర్తి	పెంకే ఆనందకుమార్	78935 76090	చిక్కాల వెంకటరమణ	79931 12114
రేపూరు	నక్కా వీరన్న	99482 91614	కె.విజయ ఝూన్సీ	83175 22877
సర్పవరం	శీలం నాగేశ్వరరావు	98487 43953	పి.శ్రీనివాస్	98666 89968
సూర్యారావుపేట	సూరాడ చిన్నీ	99126 71919	ఎల్‌వీఎల్ దేవి	63035 74042
తమ్మవరం	గొల్లపల్లి రామస్వామి	98499 98334	బి.రాజేంద్రకుమార్	80088 15021
తిమ్మాపురం	బీవీవీ సత్యనారాయణ	98484 43334	ఎస్.నాగఫణిబాబు	99086 74433

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిసరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్‌ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

భక్తిశ్రద్ధలతో కాలభైరవాష్టమి పూజ


కురంగేశ్వరునికి ఆలయంలో అభిషేకాలు చేస్తున్న అర్చకుడు

తాళ్లరేవు: పాతకోరంగిలో వేంచేసి యున్న బాలాత్రిపుర సుందరీ సమేత కురంగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కాలభైరవాష్టమి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాలభైరవ అష్టమి పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు సాయిప్రసాద్ స్వామి వారికి వివిధ రకాలైన ద్రవ్యములు, పండ్ల రసాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి


సభ్యులకు సర్టిఫికెట్లు అందిస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

బోట్‌క్లబ్: లయన్స్‌క్లబ్ సభ్యులు నాయకత్వ లక్షణాలు మెరుగుపర్చుకోవాలని క్లబ్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ అన్నారు. లయన్స్ జెమ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్‌హాల్‌లో ఆదివారం వివిధ క్లబ్‌ల సభ్యులకు ఈ మేరకు శిక్షణ ఇచ్చారు. లీడర్‌షిప్ కోర్సు కోఆర్డినేటర్ చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ సభ్యులు సమాజంలో సేవ చేసేందుకు ఒక ప్రణాళిక అవసరమన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు సభ్యులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమానికి క్లబ్ మాజీ గవర్నర్లు లింగమల్లు కృష్ణమూర్తి, ముంజులూరి విశ్వేశ్వరరావు, కోర్సు కోఆర్డినేటర్ మెట్టా రాధ సభ్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం శిక్షణ పూర్తి చేస్తుకున్న సభ్యులకు సర్టిఫికెట్లు అందించారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత

బాలాజీచెరువు: లయన్స్‌క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ సీనియర్ సభ్యులు జీవీఎస్ గాంధీ కుమారుడు గోగుల శ్రీనివాస్ అందించిన 15 వేల చెక్కును ఫార్మసీ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. క్లబ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ క్లబ్ ద్వారా విద్య, వైద్య సేవ కార్యక్రమాలతో పాటు నిరుపేద మహిళలు స్వయం ఉపాధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎంవీఆర్ మెహెర్‌కుమార్, కార్యదర్శి పీవీఎస్ఎన్ కుమార్, బాదం కృష్ణారావు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదాతలను అభినందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

బోట్‌క్లబ్: రక్తదానం ప్రాణదానంతో సమానమని బర్రి నాగేశ్వరావు, పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీఎస్ఎన్ మూర్తి అన్నారు. స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులతో పాటు, వందలాది మంది రక్తదానం చేశారు. తమ ట్రస్ట్ ఏర్పాటు చేసి మూడేళ్లు పూర్తి కావస్తోందన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో వార్షికోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తులసమ్మ, భారతి, శాంతి, మల్లికార్జున, ఏడుకొండలు, వినయ్, రామకృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీపుష్పయాగం


శ్రీపుష్పయాగాన్ని తిలకిస్తున్న భక్తులు


దేవేరులతో స్వామివారు

అన్నవరం: స్థానిక దేవస్థానం హైస్కూల్ వద్ద వేంచేసిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న షష్ఠి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామి, అమ్మవార్లకు శ్రీపుష్పయాగం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి సర్వాంగసుందరంగా అలంకరించిన ఉయ్యాల మీద శ్రీపుష్పయాగం నిర్వహించారు. తొమ్మిది రకాల పిండివంటలను స్వామి, అమ్మవార్లకు నివేదించారు. పండితుల దంపతులకు తాంబూలాలను అందజేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పండితులు ఇంద్రగంటి నర్సింహమూర్తి, వేంకటేశ్వర్లు, దేవులపల్లి ప్రసాద్, సుదీర్, శర్మ, పవన్, స్పెషల్‌గ్రేడ్ వ్రతపురోహితుడు చామర్తి కన్నబాబు, పురోహితులు పాలంకి పట్టాభి, చల్లపిల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.